17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
23 శనివారం, మార్చి 2024 పేజీలు: 08

## టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయండి

### జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



రాయచోట కలెక్టరేట్, మేజర్‌న్యూస్: ఎన్నికల ఫిర్యాదులు, ఇతర వివరాల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నం బరును 1800 425 7090 సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికలు – 2024కు సంబంధించి ఫిర్యాదులు, ఇతర వివరాల కొరకు రాయచోటి కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 7090 ను జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్ని కలకు సంబంధించి భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేశామని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువం టి ఫిర్యాదు నైనా ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయవ చ్చు అన్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటలు పనిచేస్తుందని, ఫిర్యాదుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1950కి అదనంగా పనిచేస్తుందన్నారు.

## టెన్షన్ టెన్షన్ టెన్షన్







● మూడో విడతలోనూ లేని రాజంపేట, రైల్వే కోడూరు. ● మిత్రపక్షాలకు వదిలే ఆలోచనలో టిడిపి ● కుమ్ములాటలే ప్రధాన కారణం అంటున్న శ్రేణులు ● నిరాశలో నాయకులు కార్యకర్తలు ● ఉత్సాహంలో వైసిపి అభ్యర్థులు

అన్నయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: ఆ రెండు నియోజకవర్గాలలో టిడిపి నాయకులను కదిలిస్తే చాలు టెన్షన్ టెన్షన్ టెన్షన్ అంటూ నెత్తి బాదు కుంటున్నారు. అన్నమయ్య జిల్లాలో టిడిపి కి బాగా అవకాశం ఉన్న నియోజక వర్గాలలో రాజంపేట, రైల్వే కోడూరు ఉండేవి. అయితే అధిష్టానం అత్యుత్సాహమో లేక వ్యూహమో తెలియదు కానీ ఈ రెండు నియోజక వర్గాలలో నాయకులు మధ్య కుమ్ములాటలు ఎక్కువ అయ్యి టికెట్ల కోసం ఒకరిపై ఒకరు తమ రాజకీయ బాణాలు ఎక్కుపెట్టడంతో మూడు విడతలుగా అభ్యర్థుల లిస్టు ప్రకటించినా, రాజంపేట రైల్వే కోడూరు స్థానాలకు మాత్రం చోటు దక్కలేదు. మరి ఈ రెండు నియోజకవర్గాలలో టిడిపి పోటీ చేయాలని ఆలోచన ఉందో లేదో తెలియదు కానీ నాయకులు మాత్రం టికెట్ మాకంటే మాకంటూ ప్రెస్ మీట్ లు పెట్టి మరి ప్రకటించుకుంటున్నారు. ఇంతకీ ఈ రెండు నియోజకవర్గాలలో టిడిపి అభ్యర్థులు పోటీలో ఉంటారా అంటే జరుగుతున్న పరిణామాలు చూస్తే అలా కనిపించడం లేదు. చంద్రబాబు ఈ కుమ్ము లాటలను భరించలేక మిత్రపక్షాలకు ఈ నియోజకవర్గాలు కేటాయిం చాలనే ఉద్దేశంతోనే ఈ రెండు నియోజకవర్గాలలో టిడిపి అభ్యర్థులను ప్రకటించకుండా జాప్యం చేస్తున్నారని పలువురు టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ రెండు నియోజకవర్గాలలో విజయం కోసం భారీగా కష్టపడాలి అని అనుకున్న వైసిపి వారు మాత్రం ప్రశాంతంగా తమ ప్రచారాలు కొనసాగిస్తూ ముందుగానే విజయం దక్కినంత ఆనందంగా దూసుకుపోతున్నారు. ఎలాగో ఇతర పక్షాలకు ఈ సీట్లు కేటాయిస్తారని, ఈ రెండు నియోజకవర్గాలలో మిత్రపక్షాలకు అంత బలం లేకపోవడంతో వైసీపీ విజయం మాత్రం నల్లేరు మీద నడకే అవుతుందని పలువురు టిడిపి నాయ కులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఈ రెండు నియోజకవర్గాలలో టిడిపి నుంచి మాత్రం బలమైన అభ్యర్థులు రంగంలోకి దిగితే మాత్రం హోరాహోరి తప్పదని, టిడిపికి రాజంపేట ,రైల్వే కోడూరు లో బలమైన అభ్యర్థులు ఉన్న కేవలం నాయకుల మధ్య ఉన్న కుమ్ము లాటల తోనే జనసేన లేదా బిజెపికి ఈ సీట్లు కేటాయించే పనిలో టిడిపి అధి ష్టానం ఉందని పలువురు తమ బాధను తెలియజేస్తున్నారు. మరి ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించి రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గం లో పోటీ చేసే ఉమ్మడి అభ్యర్థులను ప్రకటిస్తే బాగుంటుందని, లేదంటే నాయకులు కార్యకర్తలు ఎన్నికల ఉత్సాహం పోయి వైసీపీ భారీగా లాభపడే సూచనలు కనిపిస్తున్నాయని పలువురు నాయకులు తెలియజేస్తున్నారు.

## మదనపల్లిలో పసుపు జెండా జోరు



● మదనపల్లిలో పసుపు జెండా జోరు
● ప్రచారంలో దూసుకుపోతున్న షాజహాన్ భాష
● ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న వైనం
● ఉమ్మడి అభ్యర్థిగా భారీ మద్దతు
● తటస్థ ఓటర్ల పై ప్రత్యేక దృష్టి
● విజయం తధ్యం అంటున్న శ్రేణులు

"వైవిధ్యానికి పెట్టిన పేరైన మదనపల్లిలో పసుపు జెండా ప్రచారం జోరందుకుంది. టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాష ప్రకటించడంతో ఆయన ప్రచారంలో జోరు చూపిస్తున్నారు. ఈసారి మదనపల్లిలో తప్పనిసరిగా ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న టిడిపి నాయకుడు షాజహాన్ బాషా విజయ దుందుభి మోవిస్తారని అనుచరులు, నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు."

తెలుగు దేశం

## మొరాయించిన ఆర్టీసీ బస్సు

ములకలచెరువు, మేజర్‌న్యూస్:ములకలచెరువు ఆర్టీసీ బస్టాండులో మదనపల్లి1 డిపోకు చెందిన బస్సు శుక్రవారం మొరాయించింది. ములకల చెరువు నుండి గూడుపల్లికి వెళ్లే సర్వీస్ బస్సు బస్టాండుకు రాగా ప్రయాణికులు బస్సులో కూర్చున్న తరువాత డ్రైవర్ స్టార్ట్ చేయగా బస్సు కండిషన్ సరిగా లేకపోవడంతో అక్కడే నిలిచి పోయింది. చివరకు స్థానిక ప్రజలు, ప్రయాణికులు కలిసి తోసినా ఆ బస్సు ముందుకు కదల్లేదు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ అధికారులు కండిషన్ ఉన్న బస్సులను మారుమూల గ్రామాలకు పంపితే బాగుంటుందని ప్రయాణికులు కూడా సరైన సమయంలో తమ గమ్యస్థానాలకు చేరుకుంటారని, కండిషన్ లో లేని బస్సులు పంపడం వలన ప్రయాణికులు ఆటోలలో ప్రయాణించి ప్రమాదాలకు గురి అవుతున్నారని, ఆటోల వలన ప్రజలకు ఎంతో నష్టం జరుగుతుందని దానివలన ఆర్టీసీకి కూడా గండి పడుతుందని ఆటోలను నడిపే వారికి ఎటువంటి డ్రైవింగ్ లైసెన్సులు గాని వాహనముకు సంబంధించి రిజిస్ట్రేషన్ మరియు ఇన్సూరెన్స్ పత్రాలు లేకుండా, పరిమితికి మించి ప్రయాణికులను కూర్చోబెట్టుకొని సౌండ్ బాక్స్ లతో చప్పుడు చేసుకుంటూ అతివేగంగా నడుపుతూ ప్రజల జీవితాలతో




చెలగాటం ఆడుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# మదనపల్లిలో పసుపు జెండా జోరు

మొదటిపేజీ తరువాయి

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ అటువైపు మైనార్టీ అభ్యర్థి, ఇటువైపు మైనార్టీ అభ్యర్థి, అయితే వైసిపి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి మొదటిసారి పోటీ చేస్తుండడం, టిడిపి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి గతంలో ఎమ్మెల్యేగా గెలిచి మదనపల్లిలో సేవలందించిన వారు కావడం, అనేక సంవత్సరాలుగా రాజకీయాల్లో కొనసాగుతూ ఉండడంతో తన అనుభవాన్ని ప్రచారంలో చూపిస్తున్నారు. గడపగడపకు వెళుతూ టిడిపి అందించబోయే సంక్షేమ పథకాలను తెలియజేస్తూ, తాను ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో మదనపల్లిలో చేసిన అభివృద్ధిలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు ఇరువురు మైనార్టీ వర్గానికి చెందడంతో ప్రస్తుతం షాజహాన్ భాష చూపు తటస్థుల వైపు పడింది. తటస్థంగా ఏ పార్టీకి అనుకూలంగా లేని వారి ఓట్లు కొల్లగొట్టేందుకు ఆయన తన రాజకీయ చాణిక్యాన్ని ఉపయోగిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. మదనపల్లిలో గత ఎన్నికల్లో కూడా జనసేన కు అన్నమయ్య జిల్లాలోనే అత్యధిక ఓట్లు పడ్డాయి. అలాగే బిజెపి పార్టీకి కూడా మంచి ఓటు బ్యాంకు ఉండడంతో అందరి సహకారంతో ఉమ్మడి అభ్యర్థిగా ఆయన విజయం సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మదనపల్లిలో గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో షాజహన్ భాష చేసిన పనులను, అభివృద్ధిని ఇప్పటికీ మదనపల్లిలో చాలామంది గుర్తుంచుకోవడం గమనార్హం. అలాగే మైనార్టీ వర్గంలోనూ ఆయనకు ప్రత్యేక ఓటు బ్యాంకు ఉండడంతో అన్ని కలసి ఆయన విజయానికి డోకా లేదని నలుగురు వ్యాఖ్యానిస్తున్నారు.

## ప్రచార హెూరు షాజహాన్ జోరు

మదనపల్లిలో టిడిపి అభ్యర్థి షాజహాన్ భాష జోరు చూపిస్తూ ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం కార్యకర్తలతో సమావేశం అవుతూ ప్రచారానికి ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసుకొని, స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ, తాను గెలిస్తే సమస్యలు పరిష్కరిస్తానని తెలియజేస్తూ ముందుకు వెళ్తున్నారు. తెల్లారి లేచినప్పటి నుండి రాత్రి పొద్దుపోయే వరకు ప్రజలతోనే మమేకమౌతు ముందుకు సాగుతున్నారు. ఎన్నికలకు ఇంకా 50 రోజుల



సమయం ఉండడంతో పోలింగ్ సమయానికి తిరుగులేని మెజార్టీ సాధించేందుకు షాజహాన్ భాష అన్ని పార్టీల నేతలను, ప్రజలను, ఉద్యోగులను, యువతను ప్రసన్నం చేసుకునే పనిలో తన రాజకీయ చాణక్యత చూపుతూ ముందుకు వెళ్తున్నారు. మరి గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవంతో ఈసారి మాత్రం రెండవసారి ఎమ్మెల్యేగా గెలిచేందుకు షాజహాన్ భాష శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు.

## జిల్లా కేంద్రం అంశం ప్రజల్లోకి

రాష్ట్రంలో టిడిపి గెలిచి అధికారంలోకి వస్తే మదనపల్లి ని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామని తెలుగుదేశం పార్టీ హామీని టిడిపి అభ్యర్థి షాజహాన్ బాషా బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇప్పటికే ప్రజల్లో ఈ జిల్లా కేంద్రం అంశం బలంగా ఉండడంతో ఈసారి ఎన్నికల్లో టిడిపికి అనుకూలంగా మారే ఫలితాలు వస్తాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని టిడిపి అభ్యర్థి కూడా ప్రజల్లోకి తీసుకు వెళ్తూ మదనపల్లికి జరగబోయే న్యాయం, ఇప్పటివరకు జరిగిన అన్యాయం గురించి వివరిస్తూ ముందుకు వెళుతుండడంతో ప్రజల నుండి కూడా విశేష స్పందన లభిస్తుందని, ఆ స్పందన ఓట్ల రూపంలో మలచుకుంటే షాజహాన్ భాష రెండవసారి ఎమ్మెల్యే అయ్యే అవకాశాలు ముందుగా ఉంటాయని పలువురు తెలియజేస్తున్నారు.

# గంగమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



పెద్దతిప్పసముద్రం, మేజర్‌న్యూస్: పెద్దతిప్పసముద్రం మండలం టి.సదుం పంచాయతీ చిన్నపొంగుపల్లిలో శుక్రవారం గంగమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ను వేద పండితులచే వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.సదుం ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి, బయ్యా రెడ్డి, బొమ్మే వెంకట రమణ, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మండలంలోని అంకిరెడ్డి పల్లి గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక సర్పంచ్ భాగ్యమ్మ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులచే ప్రత్యేక పూజలు చేసి అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ట ను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ మహమ్మద్, స్థానిక సర్పంచ్ భాగ్యమ్మ నారాయణరెడ్డి, సయ్యద్ బాషా, దూలం రవికుమార్ రెడ్డి, కుంచె శ్రీనివాసులు, ఖాదరవల్లి, విశ్వనాథరెడ్డి, నారాయణస్వామి, శివా రెడ్డి, గుప్తా, తోకల వెంకటరాయప్ప, డి. చంద్ర, అంకిరెడ్డిపల్లి గ్రామ స్తులు, అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# బద్వేలుబరిలో ఏ పార్టీ నిలిచేనో ?

## ● కొనసాగుతున్న ఉత్కంఠ ● ధీమాలో తెలుగుతమ్ముళ్లు ●జోరుగా కొనసాగుతున్న పందేలు

బద్వేలు మేజర్‌న్యూస్:టిడిపి బిజెపి జనసేన కూటమి మధ్యన కొత్త పొత్తులు పొడవడంతొ బద్వేలు ఎస్సీ రిజర్వడ్ శాసనసభ స్థానం నుంచి ఏ పార్టీ రంగంలో వుంటుందోననే చర్చోపచర్చలు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా జరుగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా త్వరలో శాసనసభ పార్లమెంట్ స్థానాలకు జరగబోవు సాధారణ ఎన్నికల రంగాన బద్వేలు శాసనసభ స్థానం నుంచి టీడిపినే వుంటుందని, లేదు, బిజేపినే నిలువ బోతోందని ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా ఊహా గానాలు జోరుగా కొనసాగుతుండగా అంతే స్థాయిలో పందేలు సైతం కొన సాగుతుండటం విశేషం. టిడిపి అధిష్టానం శుక్రవారం విడుదల చేసిన మూడవ జాబితాలో సైతం బద్వేలు సీటు కేటాయింపు అంశం ఒకకొలిక్కి రాక పోవడంతో టిడిపి అభిమానులు కార్యకర్తలు నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది.గడచిన నాలుగు సాధారణ ఎన్నికల్లో బద్వేలు శాసనసభ స్థానం నుంచి ఒక్క సారికూడా విజయాన్ని చవి చూడలేక పోయిన టిడిపి, ఈ దఫా జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి విజయాన్ని దక్కించుకునేలా పక్కా ప్రణాళికతో స్థానిక టిడిపి యంత్రాంగం అధికార పార్టీ నుంచి చేరికల కార్యక్రమాన్ని మొదలెట్టి విజయవంతంగా దూసుకుపోతోంది, టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఆమె కుమారుడు రితేష్ రెడ్డి తో పాటు టిడిపి ఇంచార్జ బొజ్జా రోషన్న ఇప్పటికే నియోజకవర్గంలో పల్లే పల్లెకు రితేషన్న, బాబు శ్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాలతొ పర్యటించి ప్రజలకు చేరువ అయ్యారు. ఈ నేపథ్యంలో స్థానిక టిడిపి కేడర్ కు వూహించని విధంగా బిజేపి రూపంలో ఎదురు దెబ్బ తగిలింది. ఎస్సీ రిజర్వుడ్ బద్వేలు నియోజకవర్గం నుంచి పోటీలో వుండేది తామే అనే ధీమాలో వున్న స్థానిక టిడిపి నాయకత్వానికి 2021లొ జరిగిన ఉపఎన్నిక స్థానిక టిడిపి నాయకత్వానికి చేదు అనుభవం మిగల్చనుంది అనే వాదన రాజకీయ విశ్లేషకుల నుంచి వినవస్తోంది. గత ఉపఎన్నికలో సాధించిన ఓట్ల ఆధారంగా బద్వేలు స్థానం తమకు కేటాయించాలంటు బిజేపి పట్టుబట్టింది.దీంతో బద్వేలు బరిలో టిడిపి నిలిచే అవకాశం వుండకపోవచ్చు అనే వాదనలు వెల్లడి అవుతున్న తరుణంలో అటు బిజేపి ఇటు స్థానిక టిడిపి నాయకులు ఎవరికి వారు బద్వేలును దక్కించు కునేందుకు తమవంతు




ప్రయత్నాలు గట్టిగా చేస్తున్నారు.ఇదిమిద్దంగా సీట్ల పంపకాలు ఇంతవరకు ఒక కొలిక్కి రాకపోవడంతో పొత్తుల్లో బద్వేలు బరిలో ఏ పార్టీ నిలుస్తుందో అనే సందిగ్ధంలో సగటు బద్వేలు ఓటరులొ ఉత్సుకత నెలకొంది. ఇదే అదనుగా కాదేదీ పందేలకనర్హం అన్నచందంగా పొత్తుల్లో బద్వేలు సీటుపై పందెంరాయుళ్లు పందేలకు సై అంటు జోరుగా పందేలు కాస్తున్నారు.

## ధీమాలో తెలుగుతమ్ముళ్లు:

ఎట్టి పరిస్థితుల్లో బద్వేలు బరినుంచి టిడిపి పోటీ చేయడం తథ్యమని ఆ పార్టీకి చెందిన స్థానిక నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు, ఇందుకై టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి బద్వేలు బరిలో టిడిపి పోటీ చేసేలా విజయవాడలోనే మఖాం వేసి టిడిపి అధిష్టానంతో చర్చలు జరిపినట్లు సమాచారం. మహాసేన రాజేష్ కు కేటాయించిన పి. గన్నవరం స్థానాన్ని బిజేపికి కెటాయించనున్నట్లుగా ప్రచారం జరుగుతుండటంతోపాటు, ఇంకా మరో 5 సీట్లు ప్రకటించాల్సి వుండగా,అందులో బద్వేలు వుంటుందనే ధీమాతో తెలుగుతమ్ముళ్లు వున్నారు.

# గుండు పోటుతో మరణించిన ఓబుల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి



బద్వేల్ మేజర్‌న్యూస్:కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం బి కోడూరు మండలంలో "నిజం గెలవాలి" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బి కోడూరు మండలం గుంతపల్లి గ్రామానికి చేరుకున్న నారా భువనేశ్వరి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు అరెస్టు సంఘటనను టీవీలో చూస్తూ జీర్ణించుకోలేక మరణించిన గవిరెడ్డి ఓబుల్ రెడ్డి 45 సం, కుటుంబాన్ని పరామర్శించడానికి స్పందించిన పార్టీ అధిష్టానం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మరణించిన ఓబుల్ రెడ్డి సతీమణి నారాయణమ్మ కు మూడు లక్షల రూపాయల చెక్కులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి. చేతుల మీదుగా ఆర్థిక సహాయం కల్పించి, కుటుంబానికి పిల్లలకు భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పిల్లల భవిష్యత్తుకు కూడా సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా ఆమె వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కి కార్యకర్తలే కుటుంబ సభ్యులని వారికి ఎక్కడ ఏమి అన్యాయం జరిగినా ఎంత దూరంలో ఉన్నా ఆదుకుంటామని కార్యకర్తలకు అండగా ఉంటామని, రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించి అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నాయకులు రితీష్ కుమార్ రెడ్డి, బి కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒకిలి రామచంద్రారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఓబుల్ రెడ్డి వెంకటరమణారెడ్డి, బద్వేలు నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ తిప్పలూరు రామసుబ్బారెడ్డి, తెలుగుదేశం నాయకులు ఇండ్ల వేణుగోపాల్ రెడ్డి ,రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, కడప పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుధారాణి బద్వేలు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మాచుపల్లి లక్ష్మీదేవి సెక్రెటరీ ఆది లక్ష్మమ్మ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి..

ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలం బురకాయల కోట సెంట్రల్ స్కూల్ సమీపంలో మంగళవారం ఉదయం బొలెరో వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొని బలకవారిపల్లికి చెందిన సుదర్శన్ రెడ్డి కుమారుడు ఎం జశ్వంత్ రెడ్డి (19) తీవ్రంగా గాయపడ్డా విషయం విధితమే..మదనపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తాత చౌరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై తిప్పేస్వామి తెలిపారు.

## వైసీపీలో చేరిన టిడిపి కార్యకర్తలు



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్: పోరుమామిళ్ల మండలం మండలం చల్లగిరిగల పంచాయతీలోని కిష్టంపల్లి గ్రామానికి చెందిన గాజులపల్లి సీతారామిరెడ్డి, గాజులపల్లి తిరుపతిరెడ్డి పోలు గురువు రెడ్డి బండి చెన్నారెడ్డి బండి శ్రీనివాస్ రెడ్డి బండి రమణారెడ్డి బండి జయరాం రెడ్డి బండి రాఘవరెడ్డి 8 కుటుంబాలు రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో జగనన్న కు మా వంతు సహాయంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తామన్నారు. జగనన్న పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా సాగిందని, అందుకు ఆకర్షితులమై వైయస్సార్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ని మరల సీఎం చేసుకోవాలని, మరియు ప్రజలందరికీ మంచి జరగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, యువ నాయకులు చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, నారాయణరెడ్డి, కొండ రమణారెడ్డి, రమేష్ రెడ్డి భవనం వెంకటరామిరెడ్డి, సర్పంచ్ గుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఆదేశాలు డోంట్ కేర్

### వైసిపి ప్రచారంలో వాలంటీర్
### వెంటనే తొలగిస్తామన్న ఎంపీడీవో



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : ఎన్నికల కమిషన్, ఎన్నికల అధికారులు ఎన్ని విధాలుగా ఆదేశాలు జారీ చేసిన కొందరు మాత్రం ఆదేశాలను తుంగలో తొక్కి మరి అధికార పార్టీకి ప్రచారం నిర్వహిస్తున్నారు. సిద్ధవటం మండలం బొగ్గిడి వారి పల్లి గ్రామ సచివాలయం పరిధిలో ప్రభుత్వ వాలంటరీగా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ అధికార పార్టీ ప్రచారంలో పాల్గొంటూ నిబంధనలను తొక్కి ఎన్నికల ఆదేశాలను ఉల్లంఘించారు. ఇదే విషయం బయటకు పొక్కడంతో సిద్ధవటం ఎంపీడీవో వివరణ కోరగా విషయం తమ దృష్టికి వచ్చిందని వెంటనే ఆ వాలంటీరును విధులు నుంచి తొలగిస్తామని తెలిపారు. అసలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసిన వాలంటీరు ఇప్పుడు ఎన్నికల ఆదేశాలనే తుంగలో తొక్కుతూ తనకు కేటాయించిన 50 ఇళ్లల్లో తానే స్వయంగా వెళ్లి అధికార పార్టీకి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారంటే ఇక పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో చాలానే జరుగుతున్న వాలంటీర్లు వైసీపీకి అనుకూలంగా ప్రభుత్వ ధనాన్ని తీసుకుని పని చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ వీరిపై మరింత దృష్టి సారించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నారు.

### వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎన్నికల ప్రచారం



సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం మండలం కడపాయపల్లె గ్రామపంచాయతీ నందు శుక్రవారం గ్రామ సర్పంచ్ ప్రతినిధి శివారెడ్డి, వైయస్సార్ పార్టీ నేత శివరామిరెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నేత శివరామిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబానికి వాలంటరీ వ్యవస్థ ద్వారా నవరత్నాలు అందించామని, ప్రజల్లో స్పందన చూస్తూ ఉంటే ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని, సంక్షేమ పథకాలే మా పార్టీకి ప్రజలు బ్రహ్మరథం కట్టబోతున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ యూత్ కార్యకర్తలు, వైఎస్ఆర్ పార్టీ నేత యానాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి ప్రాంత అభివృద్ధికి వైకాపా చేసింది శూన్యం

### ఉమ్మడి అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆరోపణలు



మదనపల్లె,మేజర్‌న్యూస్: మదనపల్లి ప్రాంతానికి వైకాపా నాయకులు తీరని అన్యాయం చేశారని మదనపల్లె నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆరోపించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లి పర్యటనకు విచ్చేసిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పవర్ ప్రజెంటేషన్ ద్వారా మదనపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇక్కడి ప్రాంత వాసుల దశాబ్దాల కల అయినటువంటి మదనపల్లెను జిల్లా చేయకుండా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా అభివృద్ధి చేసి ఉంటే మీరే తీసుకుని మాకు జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. బిజెపితో పొత్తుపై అధికార వైకాపా అనవసర రాద్ధాంతం చేస్తోందన్నారు. ఎన్.ఆర్.సి,సిఏఏలకు వైకాపా ఎంపీలు మద్దతు ఇవ్వలేదా అని,అదేవిధంగా కేంద్రంలో బిజెపి ప్రవేశపెట్టిన అన్ని బిల్లులకు ఆ పార్టీ ఎంపీలు మద్దతు తెలపలేదా అని సూటిగా ప్రశ్నించారు. ఆరు కోట్ల ఆంధ్రుల,రాష్ట్ర భవిష్యత్తు కోసమే బిజెపితో పొత్తు పెట్టుకున్నామని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారన్నారు. అంతేకాకుండా టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మదనపల్లెని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తామని ఆయన సభాముఖంగా హామీ ఇచ్చారు. కేవలం మదనపల్లి ప్రజలను మభ్యపెట్టడానికి ఎంపీ మిథున్ రెడ్డి పర్యటించారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఉమ్మడి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున యువకులు తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ రామాంజనేయులు,దారం అనిత,నాదెళ్ల విద్యాసాగర్,టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్,నాదెళ్ల శివన్న, నాగూర్ వలి,షంషీర్,ఎస్.ఎ.మస్తాన్,పఠాన్ ఖాదర్ ఖాన్,బాలమాలి శేఖర్, రఘుపతి నాయుడు, దుర్గాప్రసాద్ మరియు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీలేరు లో ఇంటింటి ప్రచారం చేసిన నల్లారి తనూజ రెడ్డి



పీలేరు, మేజర్‌న్యూస్ : పీలేరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజ రెడ్డి పట్టణంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. పెద్ద పీర్ల చావిడి వద్ద వందలాదిమంది కార్యకర్తలతో కలిసి ప్రార్థనలు చేసి గాంధీ వీధి, బలిజ వీధి, బ్రాహ్మణ వీధి, అత్తార్ వారి వీధిలో తిరిగి ప్రచారం చేశారు. వీధులలోని వారందరూ తమ ఇండ్లలోకి ఆహ్వానించారు ఈసారి తప్పకుండా సైకిల్ గుర్తుకే ఓటు వేస్తామని కిషోర్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తామని వారు తెలిపారు. అనంతరం తనూజ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వైసీపీని గద్దె దింపడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని రాష్ట్రంలో వేల మందిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన వ్యక్తిని ఎన్నికలలో ఇంటికి పంపి ఆ తర్వాత జైలుకు పంపుతామని తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని రంజాన్ తోఫా సంక్రాంతి కానుక వంటి ఇచ్చారని వేల పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి కల్పించారని ప్రస్తుతం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే నినాదంతో ఆరు పథకాలతో సూపర్ సిక్స్ అనే పథకాలతో యువతను 20 లక్షల ఉద్యోగాలు లేదా నెలకు 3000, తల్లికి వందనం పథకం కింద పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు సంవత్సరానికి 15000 రూపాయలు, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం, ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అందిస్తామని అధికారంలోకి రాగానే ఈ పథకాలన్నింటినీ అమల్లోకి తెస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు డాక్టర్ మల్లెల రెడ్డి భాష్ప, మల్లెల సాధన, మహబూబ్ షరీఫ్, లడ్డు జాఫర్, అత్తర్ చాంద్ బాషా, రెడ్డప్ప రెడ్డి, మహమ్మద్ పీర్, మునాఫ్, రామకృష్ణారెడ్డి, ఎన్టీఆర్ నఫీస్, నౌలాక్, బుజ్జి, వార్డ్ మెంబర్ మాజీ అవీద్, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా వైఎస్ఆర్సిపి ప్రచారం

### సంక్షేమ పథకాలే వైయస్సార్ పార్టీకి శ్రీరామరక్ష
### వైసిపి అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండల వ్యాప్తంగా వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. శుక్రవారం కడప చెన్నై రహదారి జెఎంజె కాలేజ్ వద్ద ఉన్న పెంచల నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్, వైసీపీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని రాజ్యసభ సభ్యుడు మేడ రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వైయస్సార్ పార్టీకి గెలుపునకు ప్రజలు బ్రహ్మరథం పడతారని ఆయన అన్నారు, వైయస్సార్ పార్టీ అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను అఖండమైన మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, సిద్ధవటం మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. వైయస్సార్ పార్టీని ఓడించడానికి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పెద్దల జపం చేస్తూ ఉన్నాడని రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రతి కుటుంబం చిరునవ్వుతో ఉన్నారని, రాబోయే ఎమ్మెల్యే ఎలక్షన్లో ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్ పార్టీని ఆదరించాలని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ మండల ఇన్చార్జి మేడ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, జిల్లా రైతు విభాగపు కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులుశ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ చైర్పర్సన్ దీపం లక్ష్మీదేవి, మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు నీలకంఠారెడ్డి, గ్రామ సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, మాజీ సర్పంచ్ కె.వి సుబ్బయ్య, ఉపసర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి ,మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు మురళి, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైకాపాను భారీ మెజార్టీతో గెలిపించాలి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని పెద్దముడియం మండలం ఉప్పలూరు మరియు బలపనూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు మొదట గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రజలు ఆయనను ఆశీర్వదించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలను ఆప్యాయంగా పరిశీలిస్తూ జనంతో మమేకమై ఇప్పుడు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా జగన్ ను ముఖ్యమంత్రిగా ఎంపీగా పోటీ చేస్తున్న అవినా? ఎంపీగా గెలిపించాలని ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గతం కంటే ఎక్కువ ఓట్లు వచ్చే విధంగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండోసారి అవకాశం కల్పించాలని జగనన్న ముఖ్యమంత్రి చేసుకుంటే రాష్ట్రము ప్లస్ మన నియోజకవర్గము ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మనందరినీ గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ప్రజలందరూ అందరినీ ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నిజం గెలవాలి:భువనేశ్వరి

## బాధిత కుటుంబాల పరామర్శ



కలసపాడు మేజర్‌న్యూస్ :కలసపాడు,మండలం, లోని తెల్లబాడు బ్రాహ్మణపల్లె లింగారెడ్డి పల్లె గ్రామం లో టీడీపీ పార్టీ యస్సీ సేల్ మండల అధ్యక్షులు సగిలి డేవిడ్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి న తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం జరిగింది. జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్టుకు పాల్పడిన ప్రభుత్వ చర్యలను టీవీలో వీక్షిస్తుండగా అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్ తో మృతి చెందిన విషయం విధితమే. అందువల్ల మృతుని కుటుంబాన్ని పరామర్శించిన భువనేశ్వరి మూడు లక్షల రూపాయలు చెక్కు వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును తట్టుకోలేక 2023, సెప్టెంబర్ 23 న గుండెపోటుతో మృతిచెందిన డేవిడ్ (47)చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భువనేశ్వరి డేవిడ్ కుటుంబ సభ్యులను ఓదార్చి అన్ని విధాల మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మండల టిడిపి నాయకులు మండల తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి వెంకట్రామిరెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి నుండి తెలుగుదేశంపార్టీలో చేరిన నాయకుడు మైనాగారి నాగేంద్ర ప్రసాద్, 100 మంది కార్యకర్తలు చేరిక



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:మునిసిపాలిటీ పరిధిలోని 30వ వార్డు లోని నాగేంద్ర నగర్ నందు మైనాగారి నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో మైనాగారి నాగేంద్ర ప్రసాద్, 100 మంది కార్యకర్తలు తెలుగుదేశంపార్టీలో చేరారు, వారందరికీ పార్టీ కండువలు వేసి ఆహ్వానించిన అభ్యర్థి వరదరాజుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,నాయకులు నంద్యాల కొండారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి ,రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి తోటా మహేశ్వరరెడ్డి , కౌన్సిలర్ వైఎస్ మహమ్మద్ గౌస్,,యువనాయకుడు బచ్చల వీరప్రతాప్, అనంతరం పార్టీలో చేరిన నాయకుడు నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ గతంలో నంద్యాల వరద రాజులరెడ్డి పాలన చూసామని ప్రొద్దు టూరు లో అభివృద్ధి జరగాలన్న శాంతిభద్రతలు ఉండాలన్న వరద రాజుల రెడ్డి ఎమ్మెల్యేగా ఉండాలని వార్డులో కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా పెద్దా యనను గెలిపించు కుంటామని చెప్పారు. వార్డు నందు తెదేపా చేరిన నర సింహారెడ్డి, హర్షవర్ధన్రెడ్డి, సురేష్, శ్రీకాంత్, సువార్త, శ్రీనివాసులు, రవి, మునీష్, మహేష్, వెంకటేష్, రాజు, ప్రసాద్, నరసింహ,కులయప్ప తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కిందపడి యజమానికి తీవ్ర గాయాలు



నిమ్మనపల్లె మేజర్‌న్యూస్:ట్రాక్టర్ కింద పడి వ్యక్తి తీవ్రంగా గాయ పడిన ఘటన గురువారం నిమ్మన పల్లి మండలంలో జరిగింది. పోలీ సులు వివరాల ప్రకారం. చౌడేపల్లి దిగువపల్లిగ్రామం గాజుల వారి పల్లెకు చెందిన బి.కుమార్(35) నిమ్మనపల్లిలో బోరుపైపులు వెలికి తీయ డానికి ట్రాక్టర్లో వచ్చాడు. పైపులు బయటకు లాగి తిరిగి ఇంటికి వెళ్తుండగా బండ్లపైలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్లో నుంచి కింద పడడంతో పెద్దటైర్లు కాళ్లపై వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు

# మార్కెట్ యార్డును అభివృద్ధి పరచండి

## తట్టి శ్రీనివాసులు రెడ్డికి ఎంపీ మిథున్ రెడ్డి సూచన



మదనపల్లె,మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి బాటలు వేయాలని మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డికి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సూచించారు.మదనపల్లి పర్యటనకు విచ్చేసిన ఎంపీ మిథున్ రెడ్డిని తట్టి శ్రీనివాసులు రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శుక్రవారం తట్టి శ్రీనివాసులు రెడ్డి మాట్లా డుతూ ఎంపీ మిథున్ రెడ్డి తనను ఎంతో ఆప్యాయంగా పలక రించా రన్నారు. టమోటో మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు అన్ని వసతులు కల్పించి, ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారన్నారు.మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తగినన్ని నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చా రన్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కమిటీతో కలిసి చేపట్టినటువంటి కార్య క్రమాలను ఆయనకు వివరించగా ప్రత్యేకంగా ప్రశంసించారన్నారు. అదే విధంగా త్వర లో జరగ బోవు ఎన్నికల్లో మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ గెలుపున కు కృషి చేయాలని తెలిపారన్నారు.ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సూచనలు తనకు ఎంతో దోహదపడతాయని తట్టి శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు.

# నివేదికలను ఎన్నికల కమిషన్ కు పంపించాలి

## జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు – 2024 కొరకు జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ నుంచి రోజువారి నివేదికలను ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ కు పంపించాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ నోడల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, విజయవాడ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సార్వత్రిక ఎన్నికలు – 2024 పై సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మరియు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అన్ని విషయాలలో సిద్ధంగా ఉండా లన్నారు. ఫారం 6, ఎం సి సి, ఈఎస్ఎంఎస్, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి తది తర అంశాలకు సంబంధించిన నివేదికలను ప్రతిరోజు సీఈఓ కార్యాలయాని కి తగిన సమయంలో చేరవేయాలన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 సంబంధించిన రోజువారి నివేదికలను ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి అందజేయాలని ఈ విషయంలో ఎటువంటి అలసత్వాన్ని ప్రదర్శించరాదని నోడల్ అధికా రులకు సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల విధులలో ఉన్న నోడల్ అధికారులు, ఎలక్షన్ సెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు కోతతో ఇబ్బంది పడుతున్న వినియోగదారులు.

పీలేరు మేజర్ న్యూస్:పీలేరు నియోజకవర్గంలో గత రెండు నెలలుగా కరెంటు కోతతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో సుమారు 1,50,000 ఎకరాలలో రైతులు వరి, వేరుసెనుగా, టమోటా తో పాటు కాయకూరలను సాగు చేస్తున్నారు. మరో 20000 ఎకరాలలో పండ్ల తోటలు వేసుకున్నారు. ప్రతి గ్రామంలో రైతులు పాడి పశువులను పెంచుకుంటున్నారు. సుమారు 20,000 ఎకరాలలో పశుగ్రాసం వేసుకున్నారు. రెండు నెలల మునుపు 9 గంటలు విద్యుత్ సరఫరా చేశారు. గత నెల నుండి ఏడు గంటలకే పరిమితం చేశారు. ఈ ఏడు గంటలలో నాలుగు ఐదు సార్లు విద్యుత్ అంతరాయం అవుతుండడంతో వ్యవసాయ మోటర్లు దెబ్బతినే అవకాశం ఉంది . గత సంవత్సరం వర్షం సరిగా పడనందున చెరువులు కుంటలు చిన్న తరహా ప్రాజెక్టులు నిండ లేదు బోర్లలో నీటి మట్టం తగ్గాయి. సాగునీరుకు త్రాగునీరుకువిద్యుత్ సక్రమంగా సరఫరా లేకపోవడంతో వేసిన పంటలు చేతికి వస్తాయా అనే దిగులుతో రైతులు ఉన్నారు. చిన్న తరహా పరిశ్రమలు మూతపడుతున్నాయి. ఏర్పడ్డాయి ఉపాధి కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి . ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో వయసు మల్లీనవారు ఆసుపత్రిలోని రోగులు, చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారిని వివరణ కోరగా కరెంటు ఉత్పత్తి గణనీయంగా తగ్గిందని కడప డివిజన్ వారు మాకు సరఫరా చేస్తున్న కోటానుబట్టి గ్రామాలకు సరఫరా చేస్తున్నామని ఆయన తెలిపారు.

# పుట్టా సమక్షంలో 50 మంది యువత టీడీపీ లోకి చేరిక



మైదుకూరు మేజర్‌న్యూస్: మైదుకూరు మండలంలోని వెలుతుర్ల సునీల్, నరసింహ ఆధ్వర్యంలో మైదుకూరు నియోజకవర్గానికి చెందిన యువత 50 మంది టీడీపీ పార్టీలో చేరడం జరిగింది. ఈ ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో యువతకు చాలా అన్యాయం జరుగుతుందని, జెవిడి, వసతి దీవెన, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇవి అన్ని ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో మాటలకే పరిమితమైనవి అన్ని తెలుసుకుని, మొట్టమొదటిసారిగా ఓటు వినియోగించు కుంటున్న మేము మీ పార్టీలో యువతకు న్యాయం జరుగుతుందని ఆశిస్తూ మా మొదటి ఓటు సైకిల్ గుర్తుతో మొదలుపెట్టి చివరి ఓటు వరకు సైకిల్ తోనే ఉంటామని మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట సుధాకర్ యాదవ్ సమక్షంలో యువత తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మని, కిరణ్, యూనుస్, జయ ప్రకాష్,సాయి యువత పాల్గొనడం జరిగింది.

# బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా విధిస్తాం

## మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్: బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేస్తే జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక మున్సిపాలిటీ నందు పలు వీధులల్లో పర్యటించి సానిటరీ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముద్దనూరు రోడ్, జూబ్లీ బస్టాండ్ దగ్గరున్న పెద్దకాలువను పరిశీలించి అక్కడ కాలువనందు చెత్తను వేయకూడదని వేస్తే జరిమానా వీరుస్తామని పరిశ్రమ ప్రాంతాల ప్రజలకు సూచించారు. చెత్తను వేయకుండా, ఒక కంచె ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. చిన్నన్న రూమ్ ల నందు ఇంటింటి తడి, పొడి చెత్తలను వేరు చేసి ఇవ్వాలని పుర ప్రజలకు అవగాహన కల్పించారు చెత్త ని ప్రజలు బహిరంగంగా వేయకుండా వార్డు నందు పర్యటించి అవగాహనా కల్పించాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. జండామాను వీధినందు రోడ్ పై ఉన్న గుంత ని పూడ్చివేసి మరమ్మత్తు చేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు, అనంతరం తడి, పొడి చెత్తలను అన్లోడింగ్ పాయింట్ ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ సురేంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్ , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కేంద్ర బలగాల కవాతు

యర్రగుంట్ల మేజర్‌న్యూస్: మండలోని చిలమకూరు, కోడూరు, పెద్దలపాడు, వలసపల్లె, కదిరి వారి పల్లె, తుమ్మలపల్లె , గ్రామాలలో ఎస్పీ ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు గురువారం డిఎస్పి ఆధ్వర్యంలో కేంద్ర బల గాలతో కవాతు నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలల్లో భాగంగా సమస్యాత్మకమైన గ్రామాలలో ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును స్వేచ్ఛా యుత వాతావరణంలో వినియోగించుకోవాలని, ఎటువంటి అవాంఛ నీయ సంఘటన జరగకుండా పోలీసులు కేంద్ర బలగాలు ఉన్నారనే ధైర్యం ప్రజల్లో కల్పించేందుకు కవాతునిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# చీనిలో బంక తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలి

## కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త మానస



చెన్నూరు మేజర్‌న్యూస్: చీని పంటలో వచ్చే బంక తెగులు నివారించేందుకు రైతులు తగిన చర్యలు తీసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త మానస అన్నారు.మండలంలోని బయనపల్లి గ్రామంలో సాగుచేస్తున్న చీనీ తోటలను ఉద్యాన అధికారి జోతిర్మయి,వ్యవసాయ అధికారి శ్రీదేవి లతో కలిసి శాస్త్రవేత్త మానస సందర్శించారు.ఈ సందర్శనలో చీనిలో వచ్చు బంక తెగులు, వేరు కుళ్ళు తెగులు,మంగు నల్లి సూక్ష్మధాతు లోపాలను గమనించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత రైతులతో మాట్లాడుతూ చీని తోటల్లో నీటి యాజమాన్యం సరిగా చేసుకోవాలన్నారు.అలాగే చెట్టు చుట్టూ 1.5 అడుగుల దూరంలో పిల్ల పాది కట్టి,నీరు చెట్టు మొదలుకు తగలకుండా చూడాలని చెట్టు పాదుల్లో నీరు నిలువకూడదన్నారు. ఆలా లేనిచో బంక కారడం వేరు కుళ్ళు తెగుల్ల సమస్యలు ఎక్కువగా ఆశిస్తాయన్నారు. బంక కారు తెగులు నివారణకు బంక కారి కుళ్ళిన బెరడును పూర్తిగా గోకి, దానిని పొలానికి దూరంగా పడేయాలని తరువాత బోర్డో పేస్టు లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ పేస్టు లేదా మాంకోజెబ్ పేస్టు పూయాలని తెలిపారు.కొమ్మలపై వచ్చే బంక తెగులు నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ తెగులు ఆశించిన చెట్ల వేర్లు కుళ్లి పోషకాలు, నీరు చెట్టుకు అందకుండా పోయి చెట్లు ఎండిపోతాయి.వేర్లు పరిక్షిస్తే కుళ్లిన వాసన గమనించవచ్చునని తెగులు సోకిన చెట్లు విపరీతంగా పూత వచ్చి,కాయలు ముదిరిపోయేలోగా చెట్లు వాడి ఎండిపోతాయని దీని నివారణకు రంగాపూర్ నిమ్మ మీద అంటుకట్టిన మొక్కలను నాటుకోవాలన్నారు. వర్షాలు మొదలైన తరువాత (ఆగష్టు సెప్టెంబరు), పచ్చి ఆకు ఎరువులు అనగా వేపాకు,జనుము,పిల్లిపెసర, గంజాకు, నల్లేరు,తంగేడు, పాదిలోని మట్టితీసి,ఆకులను పరచి, వాటిపై సింగిల్ సూపర్ ఫాస్పేట్ చెట్టుకి ఒక కిలో చొప్పున పచ్చి ఆకుపై చల్లి, తీసిన మట్టిని మరలా కప్పాలి. ఆరోగ్యంగా ఉన్న చెట్లకు ఈ మిశ్రమాన్ని ప్రతీ సంవత్సరం 5 కిలోల చొప్పున వేస్తే తెగులు రాకుండా ఉంటుందని పచ్చిరొట్టె వలన భూమిలోని సూక్ష్మజీవులు ముఖ్యంగా ట్రైకోడెర్మా సంఖ్య పెరిగి జీవనియంణ పద్ధతుల ద్వారా తెగులు అరికట్టబడుతుందన్నారు. మంగు నల్లి నివారణకు లీటరు నీటకి 3 మీ.లి. వేప నూనె మరియు స్టికర్ (జిగురు) తోపాటు 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేక 1 మి.లీ. ప్రోపార్గైట్ లేదా ఇథియాన్ ఏ 1 మి.లీ. లేదా ఫెన్జాక్విన్ ఏ 1 2.5. స్పైరోమెసిఫిన్ ఏ 0.8 మి.లీ. గోలీకాయ దశలో ఒకసారి మరియు 20 రోజుల తరువాత రెండవ సారి పిచికారి చేయాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని 5 గ్రా/లి. నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు.

# నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని ఇందిరా నగర్ ఎంపీపీ ఎస్ పాఠశాలను శుక్రవారం ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి బృందం సందర్శించారు. నాడు-నేడు ద్వారా పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం 16 లక్షల నిధులను మంజూరు చేయ డం జరిగిందన్నారు. ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా 50 సిమెంట్ బస్తాలు గడ్డకట్టి దేనికి ఉపయోగం లేకుండా చెడిపోవడం జరిగిందన్నారు. అలాగే పని చేస్తున్నామని ఉపాధ్యాయులు ఆరు లక్షల రూపాయలను డ్రా చేసి అరకొర పని చూపించడం జరిగిందని, అలాగే చేసిన పనిలో కూడా నాణ్యత లేదన్నారు. పాఠశాలను అభివృద్ధి చేయమంటే ఇష్టానుసారంగా డబ్బులు డ్రా చేసి సంవత్సరం అవుతున్న పని పట్ల శ్రద్ధ చూపకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాఠశాలలను అభివృద్ధి చేయమని కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తుంటే, నిర్లక్ష్యం చేస్తున్న ఇటువంటి ఉపాధ్యాయులపై వెంటనే సంబంధిత అధికారులు విచారించి వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా దీనిపైన అనేక కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కిషోర్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే కేజ్రీవాల్ అరెస్టు

## ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా




వేంపల్లె, మేజర్‌న్యూస్: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను బిజెపి అరెస్టు చేయించిందని ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా ధ్వజమెత్తారు. శుక్రవారం వేంపల్లెలోని ఆ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి న్యాయం కావాలంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండేళ్లుగా లిక్కర్ స్కామ్ పేరుతో ఆప్ నేతలపై బిజెపి అవలంభిస్తున్న తీరు అప్రజాస్వామికమన్నారు. అవినీతి రహిత పాలనే లక్ష్యంగా.. పార్టీని స్థాపించి, దేశ రాజధాని ఢిల్లీకి ముఖ్యమంత్రి అయిన అరవింద్ కేజ్రీవాల్ ను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అరెస్టు చేయించడం గర్హనీయమన్నారు. దీంతో బిజెపికి ఓటమి ఫోబియా పట్టుకుందని అర్థమవుతోందన్నారు. దేశంలోనే తొలిసారిగా నాణ్యమైన విద్య, వైద్యం, ఉచిత విద్యుత్, తాగునీరు, సాగునీరు అందిస్తూ పాలన చేస్తున్న అరవింద్ కేజ్రీవాల్ పై బిజెపి కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈడీ, సిబిఐ దర్యాప్తు సంస్థలను తమ జోబు సంస్థలుగా మార్చడం సిగ్గు చేటన్నారు. పెద్ద పెద్ద అవినీతి తిమింగలాలను బిజెపి పార్టీలో ఉన్నారని, వారందరికీ మోడీ చౌకీదార్ ల కాపాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిద్ధం ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ జిల్లా సహాయ కన్వీనర్ దాదాపీర్, పీరుబాషా, అహ్మద్, ఖదీర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ పాస్టర్లకు మేలుచేసేది వైకాపా ప్రభుత్వమే

## వైసీపీ జిల్లా క్రైస్తవ విభాగం అధ్యక్షులు బోనాసి జాన్‌బాబు




మదనపల్లె,మేజర్‌న్యూస్: క్రైస్తవ పాస్టర్ల అభివృద్ధికి, క్రైస్తవ సంఘాలను గౌరవించేది,మేలు చేసేది వైయస్సార్సీపినేనని అన్నమయ్య జిల్లా వైయస్సార్సీపి క్రైస్తవ విభాగం అధ్యక్షులు బోనాసి జాన్ బాబు పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సీపీ క్రైస్తవ విభాగం అధ్యక్షులు జాన్ బాబు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి పాస్టర్ జాన్సన్, జీవరత్నం, పాస్టర్ ఇమ్మానియేల్, పాస్టర్ దివాకర్, పాస్టర్ దినకరన్, పాస్టర్ ఇజ్రాయిల్, పాస్టర్ సామ్సన్ ,పాస్టర్ సుధాకర్, పాస్టర్ బర్నబాస్, పాస్టర్ కరుణాకర్, పాస్టర్స్ కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగింది. రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లి వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ విజయం కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేసి వారిని ఆశీర్వదించిన పాస్టర్లకు,పాస్టర్ జాన్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఇందులో దాదాపు 27 మంది పాస్టర్ అసోసియేషన్ తరపున సమావేశంలో పాల్గొన్నారు.వైయస్సార్సీపి జాతీయ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పాస్టర్ల గౌరవానికి,అసోసియేషన్ల అభివృద్ధికి సహకరిస్తామన్న విషయాన్ని తెలియ జేశారని పేర్కొన్నారు. ఇందుకు పాస్టర్లు సంపూర్ణ సహకారం వైయస్సార్సీపికి ఉంటుందని హామీ ఇచ్చారు దేశంలోనే మొట్ట మొదటి సారిగా క్రైస్తవ పాస్టర్లకు గుర్తించి గౌరవేతనం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు.రానున్న ఎన్నికల్లో ప్రతి క్రైస్తవ కుటుంబాలు వైఎస్ఆర్ సీపీకి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.అలాగే పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాస్టర్ జలద ప్రసాదరావు,పాస్టర్ జయకుమార్,పాస్టర్ ఆనంద్,పాస్టర్ గోపాల్,పాస్టర్ దినకరన్ పలువురు పాస్టర్లు సంపూర్ణ ముద్దతు ప్రకటించారని చెప్పారు.షకీనా చర్చి పాస్టర్ ప్రదీప్ ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ గెలుపు కొరకు ప్రార్థన చేశారు.మదనపల్లి పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండ్ సెక్రటరీలు పుష్పగుచ్చంతో సన్మానించారు.

# రక్షణ సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెకొండు సంపత్, చైతల్యల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మసాపేటలో ఏర్పాటు చేసిన చల్లని మినరల్ వాటర్ చలివేంద్రం ను వైస్సార్సీపీ నగర అధ్యక్షులు నారపరెడ్డి సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బంగారు నాగయ్య, యస్సి సెల్ జిల్లా అధ్యక్షులు సి హెచ్ వినోద్, మధులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షణ సంస్థ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలనుండి చలివేంద్రం ఏర్పాటు చేస్తూ ప్రజల దాహార్తి తీరుస్తున్నారని అలాగే ప్రతి శుక్రవారం మజ్జిగ పంపిణి చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్ర మం లో పాస్టర్ ఫిలిప్, రత్న, కారుణ్య, రేవంత్, జస్వంత్, ముత్తు, సామాన్విత తదితరులు పాల్గొన్నారు.

# మోయడానికి మేము ఉన్నాం

## మేఐహెల్ప్‌యు ఫౌండేషన్



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు నియోజక వర్గం లోని మైలవరం మండలం పెద్ధకోమెర్ల గ్రామంలో నివాసం ఉంటున్న సల్లా మాణిక్యమ్మ (70) అనే వృద్ధురాలు అనారోగ్యం చేత చనిపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో జమ్మలమడుగు పట్టణంలోని మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్ర దించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం ఉదయం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహిం చారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,వైస్ ప్రెసి డెంట్ మునీంద్రా, కృపా అగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు పపిషెట్టి వెంకట లక్షు మ్మ, సుమన్ బాబు మరియు తదితరులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపా రు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్దులకు సహాయం చేయ దలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను 8297253484, 9182244150. సంప్రదించవలసిందిగా ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణరావు కోరారు.

# ఎస్ఆర్ఐటి కళాశాలలో వరల్డ్ వాటర్ డే




ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక రూరల్ పరిధిలో సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ కళాశాల నందు శుక్రవారం వరల్డ్ వాటర్ డే పురస్కరించుకొని బి.టెక్ విద్యార్థులకు ఎస్ఏ రైటింగ్ నిర్వహించామని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండు రంగన్ రవి తెలిపారు. ఈ సందర్భముగా కో-ఆర్డినేటర్ డాక్టర్ ఏ. వేంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి నీరు చాలా వీలువైనదని వీలైనంతవరకు నీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలన్నారు. అప్పుడే మనం బావితరాలకు నీటి ఎద్దడి లేకుండా చేయ గుతామన్నారు. కన్వీవర్ సి. చిన్న సురేష్ బాబు మాట్లాడుతూ, మానావాళికి నీరు ప్రాథమిక అవసరము, జనాభా పెరుగుతున్న కొద్ది నీటి అవసరము కూడా పెరుగుతుందని, వాతావరణ కాలుష్యం లేకుండా చూసుకోవాలని కోరారు. అనంతరం ఎస్సైఏ రైటీయింగ్ విజేతలకు మొదటి బహుమతి కే. కావ్య, బి .టెక్ సివిల్ ద్వితీయ బహుమతి ఆర్ . చైతన్య లక్ష్మి.బికెసిఎస్ఈ తృతీయ బహుమతి. యన్ . షాలిని బి.టెక్ ఈసిఈలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ బపిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరప్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, హెచ్ఒడిలు, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



మదనపల్లి క్రైమ్, మేజర్ న్యూస్ : ఉరి వేసుకుని ఓ యువకుడు బలవన్మరణం చెందిన విషాదకర సంఘటన మదనపల్లిలో గురువారం అర్ధ రాత్రి చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి మదనపల్లి తాలూకా పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం, బసినికొండ పంచాయతీ, రామాచార్లపల్లెకు చెందిన అమరనాథ్ (30) ఐదేళ్ల క్రితం పూతలపట్టు మండలం ఎల్లం పల్లి గ్రామం, బూచిపల్లి నుంచి వచ్చి మదనపల్లెలో స్థిర పడి మెడికల్ రిప్రజెంటేటివ్ గా పని చేస్తున్నాడు. అమర్ నాథ్ కు భార్య ఏడాది కూతురు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులు అధికమై జీవితంపై విరక్తి చెందాడు. భార్య పిల్లల్ని ఊరికి పంపి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. పొరుగింటి వారి గమనించి తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. సీఐ శేఖర్ సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. అమర్నాథ్ ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణమని దర్యాప్తులో తెలియనట్లు సీఐ పేర్కొన్నారు. మృతుని భార్య ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## గంగమ్మ తల్లి పొంగుబాళ్ళ మహోత్సవం



పెనగలూరు, మేజర్‌న్యూస్: పెనగలూరు మండలం ఓబిలి పంచాయతీలోని దిగువ రాచవారి వారి పల్లి గ్రామంలో పొంగుబాళ్ల కార్యక్రమం వైభవంగా జరిగింది. గ్రామంలోని పురాతన గంగమ్మ తల్లి శిలా విగ్రహానికి గ్రామంలోని ప్రజలందరూ ముద్దలు పెట్టుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడులు తీర్చుకున్నారు. అలాగే రాచవారిపల్లె గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామలలోని తమ బంధువులను మరియు సనిహితులు నిలిచి గంగమ్మ పొంగుబాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అలాగే ఓబిలి బెస్తపల్లి నారాయణ నెల్లూరు తదితర గ్రామ ప్రజలందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు దిగువరాచవారి పల్లి లోని యువత అందరూ కలిసి సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొని దిగ్విజయం చేశారు.

## సామాజిక బాధ్యతగా ముందుకొచ్చిన ఎల్ఐసి మహిళలు

### బాసట చిల్డ్రన్స్ హోమ్ కి రెఫ్రిజరేటర్, దుస్తులు వితరణ



కడప సిటీ, మేజర్‌న్యూస్ :ఎల్ఐసి ఉద్యోగుల సంఘం మహిళా సబ్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగినులు కడప నగరంలోని 'బాసట స్వచ్ఛంద సేవా సంస్థ' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'బాసట చిల్డ్రన్స్ హోమ్' కోసం 30 వేల రూపాయలు ఖర్చుపెట్టి ఒక రెఫ్రిజరేటర్, 11 మంది విద్యార్థులకు దుస్తులను ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఉద్యోగుల సంఘం శ్రామిక మహిళ కన్వీనర్ అమీనా పర్వీన్, ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, ఉపాధ్యక్షులు అక్బర్ బాషా మాట్లాడుతూ ఎల్ఐసి లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది ఒక సామాజిక బాధ్యతగా అందించిన విరాళాలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వాలు ఎంతో చేస్తున్నా, అదే సరిపోదని, వ్యక్తులు, బాసట లాంటి సంస్థలు తమ విలువైన సమయాన్ని వెచ్చించి ఇలాంటి సేవా కార్యకలాపాలకు చొరవ చూపడం చాలా అవసరమన్నారు.ఈ సందర్భంగా బాసట సంస్థ చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు సంస్థ బాధ్యులు కనపడ బాలాజీ, కార్తీక్, ప్రభాకర్ లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సబ్ కమిటీ సభ్యులు శ్రీవాణి, పద్మజాలత, వసుప్రద, లీలా లక్ష్మి యూనియన్ నేతలు రాజు, అయ్యవారు రెడ్డి, కుమార్, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ చలివేంద్రం ప్రారంభం



పెనగలూరు, మేజర్‌న్యూస్ : పెనగలూరు మండలం నారాయణ నెల్లూరు గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ కొత్తపల్లి కళాచంద్ర ఆయన తల్లిదండ్రులు అయినటువంటి కొత్తపల్లి సుబ్బరాయుడు శంకరమ్మల జ్ఞాపకార్థం ఈరోజు రాజంపేట నెల్లూరు ప్రధాన రహదారి ప్రక్కన నారాయణ నెల్లూరు గ్రామం వద్ద మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కళాచంద్ర మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రాజంపేట నెల్లూరు ప్రధాన రహదారి లో ప్రయాణించే ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు గత పది సంవత్సరాలుగా ఈ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ప్రతి ఏటా వచ్చే వేసవిలో ఏర్పాటు చేసి ప్రజలు ప్రయాణికుల పాదాచారుల దాహార్తిని తీరుస్తున్నామని చెప్పారు. కావున ఈ చలివేంద్రాన్ని ప్రతి ఒక్కరూ చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి కుమార్ రెడ్డి, ధనుంజయ నాయుడు, నాగేశ్వర్ నాయుడు, హరి, సాయి ,నరేష్, తోట పిచ్చయ్య, తోట వాసు, చంద్రబాలు, నవీన్ కుమార్, రమణ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జలమే మానవాళి మనుగడకు ఆధారం

### మిట్స్ కళాశాలలో ఘనంగా ప్రపంచ జలదినోత్సవం




కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు సివిల్ ఇంజనీరింగ్ విభాగం వారు శుక్రవారం ప్రపంచ జల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 22న జరుపుకునే ప్రపంచ జల దినోత్సవం,మంచినీటి ప్రాముఖ్యతను గుర్తించడానికి ఒక సందర్భమని,ముఖ్యంగా ఈ సంవత్సరం బెంగళూరు నీటి సంక్షోభంతో మనకు నీటి యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందని, రుతుపవనాల ప్రభావం తగ్గిపోవడం,భూగర్భ జలాలు ఎండిపోవడంతో టెక్ హబ్‌గా ఉన్న మన బెంగళూరులో తీవ్ర నీటి సంక్షోభం ఏర్పడిందని అన్నారు. నీటి సంరక్షణ చర్యలు చేపట్టి,వృథాను అరికట్టకపోతే భవిష్యత్తులో పరిస్థితి అధ్వానంగా ఉంటుందనడానికి బెంగళూరు నగరమే మనకు ఒక ప్రత్యక్ష ఉదాహరణమన్నారు. అక్కడ తాగునీటికి కూడా జనం కటకటలాడుతున్నారు అని, మనకు అలంటి పరిస్థితి రాకుండా మనమే జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు.ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడిపోతుంటే,ఉన్న నీటిని వృధాగా నేలపాలు చేస్తున్నాం.నీటి వనరులను వ్యర్థాలతో కలుషితం చేసి తాగడానికి వీలులేని విధంగా తయారు చేస్తున్నామన్నారు.విద్యార్థులు ప్రతి ఒక్కరికి వీటిపై అవగాహన కల్పించాలని నీటిని కాపాడాలని,ప్రతి నీటి బొట్టు విలువైందనే విషయాన్నీ తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అడ్వైజర్ ఆర్ అండ్ డి డాక్టర్ తులసిరామ్ నాయుడు,సివిల్ విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## జై భారత్ నేషనల్ పార్టీ పులివెందుల ఇన్‌చార్జిగా దాసరి రవిశంకర్



కడప సిటి, మేజర్‌న్యూస్: జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి పి.రవికిరణ్ జనరల్ సెక్రటరీ రామారావులు తనను ఆ పార్టీ పులివెందుల ఇన్‌చార్జిగా నియమించినట్లు దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు పార్టీ విధి విధానాలకు కట్టుబడి, అధినాయకుల ఆదేశాల మేరకు పార్టీ గెలుపునకు కృషి చేస్తానని చెప్పారు పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ రూపొందించిన మేనిఫెస్టో ప్రకారం రాష్ట్రంలో బడుగు బల హీన వర్గాల మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, అన్ని వర్గాలకు గత ప్రభుత్వాల కంటే భిన్నంగా అందరికీ మేలు జరిగే విధంగా ప్రజలకు జవాబుదారీ తనంగా ఉంటామని రవిశంకర్ తెలిపారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

## మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళకు రక్తదానం



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగులో జి.ఈశ్వరమ్మ కు రక్తం తక్కువగా ఉండటం వల్ల బి+ పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే.లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి.. శుక్రవారం అనగా మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ సభ్యుడు అయిన శివ శంకర్ చేత బి+రక్తాన్ని రక్తదానం చేయించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్‌రావు, మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం చాలా గొప్పదని ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా వారికి రక్తం అందించడమే మా ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు కాబట్టి ఎవరైనా దాతలు ఉంటే ఆర్థికంగానే సహాయ సహకారాలు అందిస్తారని కోరుకుంటున్నామన్నారు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ మరియు తదితరులు పాల్గొన్నారు.రక్తదాత అయినటువంటి శివ శంకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను 8297253484, 9182244150. సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.

## పోషణ పక్వాడ మిల్లెట్స్ పై దృష్టి సారించాలి



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల కోడూరు సెక్టార్ లోని ఉంగరాల నగర అంగన్వాడీ కేంద్రంలో కోడూరు మండల సూపర్‌వైజర్స్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులైన గర్భవతులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారిని ఉద్దేశించి సూపర్వైజర్స్ మాట్లాడుతూ చిరుధాన్యాల విశిష్టత వాటి ప్రయోజనాల గురించి తల్లిపాల విశిష్టతను గురించి పిల్లలలో పెరుగుదల పర్యవేక్షణకు గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్స్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## నీటితోనే మానవుని మనుగడ

### సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫకృద్దీన్




కడప కలెక్టరేట్ మేజర్: నీటితోనే మనిషి మనుగడ అని నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకో వడం మంచిదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫకృద్దీన్ అన్నారు శుక్రవారం నగరంలో ఉన్న తెలుగు గంగ ప్రాజెక్టు నందు ఏర్పాటుచేసిన "ప్రపంచ నీటి దినోత్సవం" కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా ఎస్.బాబా ఫక్రుద్దీన్ పాల్గొని ప్రసంగించారు ప్రతి సంవత్సరం మార్చి22న ప్రపంచ జల దినోత్సవంగా నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి తీర్మానించిందని ప్రపంచ నీటి దినోత్సవాన్ని అంతర్జాతీయంగా పాటించాలన్న ఆలోచన, 'పర్యా వరణం, ప్రగతి' అనే అంశంపై బ్రెజిల్‌లోని రియో డి జనీరియో వేదికగా 1992లో జరిగిన ఐక్యరాజ్యసమితి సమావేశంలో రూపుదిద్దుకుందన్నారు ఇందులో భాగంగా ఏటా మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవంగా పాటిస్తున్నారని తెలిపారు. జీవం నీటితో మొదలైంది. ప్రకృతి నీటితోనే నడుస్తోందని చెప్పారు అభివృద్ధి జరగాలంటే నీటి వనరులు కావాలని జీవవైవిధ్య రక్షణ, జీవం నీటితోనే సాధ్యమవుతుందన్నారు. నీటిని వృధా చేస్తూ కలుషితం చేసి విషతుల్యంగా మార్చేస్తున్నామన్నారు. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడిపోతుంటే, ఉన్న నీటిని వృధాగా నేల పాలు చేస్తున్నామని చెప్పారు. త్రాగునీరు మానవ ఆరోగ్యానికి, శ్రేయస్సుకు చాలా అవసరమన్నారు. పోషకాహారం, గాలి, మానవ జాతికి ప్రాథమిక జీవనోపాధిని అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్ డబ్ల్యూఆర్‌డి కడప ఎం మల్లికార్జున రెడ్డి, సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ ఓ.శారద, సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ తెలుగుగంగా ప్రాజెక్టు డి. వెంకటరామయ్య, సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్‌కే శ్రీనివాసులు, సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ కనస్ట్రక్షన్స్ ఎస్.ఇలియాస్ భాష, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్, పారా లీగల్ వాలంటరీ జె. సురేష్ సహాయ ఇంజనీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారామ కళ్యాణం లో ముక్కా దంపతులు

## శ్రీరాముని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి
## రైల్వేకోడూరు టిడిపి ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి




ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్: శ్రీరాముని ఆశీస్సులు ప్రతి ఒక్కరి పై ఉండాలని, ప్రతి ఒక్కరి కుటుంబం సుఖ శాంతులతో ఉండాలని మనసారా కోరుకుంటున్నామని, తమ కుటుంబం తమతోపాటు, తమ ప్రాంతం వాళ్లకు కూడా బాగుండాలని ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చామని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తెలియజేశారు. శుక్రవారం ఓబులవారిపల్లి మండలం గోవిందం పల్లి పంచాయితీ కడియారపల్లి గ్రామంలోని అబ్బూరి రామకృష్ణ. అబ్బూరి అరుణ. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ సీతారామస్వామి కళ్యాణం కు ముక్కా రూపానంద రెడ్డి, ముక్కా వరలక్ష్మి లు హాజరై ప్రత్యేక పూజలు ఈ సందర్భంగా వారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముని కళ్యాణం లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, భగవంతుని ఆశీస్సులతో ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని, ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి నాగయ్య, అబ్బూరి సుబ్బయ్య, అబ్బూరి రాజయ్య, మద్దిపట్ల శంకరయ్య, మద్ది పట్ల వెంకటసుబ్బయ్య, బోటు మీద పల్లి వెంకటయ్య, ఉప్పరపల్లి శ్రీనివాసులు, ఉప్పరపల్లి సుబ్రహ్మణ్యం, కోసూరి శ్రీను, గంగవరం శ్రీనివాసులు నాయుడు, కోసూరు శ్రీకాంత్, గంగవరం ప్రసాద్, గన్నవరం ధర్మయ్య, సంకినేని కన్నయ్య, కౌసూరు సంగయ్య, జీ ప్రసాద్, ఉప్పలపాటి నాగరాజు,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమల విశ్వనాథ్ రెడ్డి, శివయ్య నాయుడు, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

# జిల్లాలో "సువిధ" సేవలు భేష్ : కలెక్టర్




కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : భారత ఎన్నికల కమీషన్ సూచనలను, నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ. ఎలక్ట్రానిక్ సీజర్స్ మేనేజ్మెంట్ సిస్టం వినియోగాన్ని విస్తృత పరచాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. శుక్రవారం విజయ వాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు.. జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రిటర్నింగ్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ.. సాధారణ ఎన్నికల్లో ఎన్నికల కమీషన్ సూచనలు కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ (ఎంసిసి) అమలుపై ఇచ్చిన సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లాలో ఎలక్ట్రానిక్ సీజర్స్ మేనేజ్మెంట్ సిస్టం వినియోగాన్ని విస్తృతం చేయాలన్నారు. జిల్లా పరిధుల్లోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో కూడా నిఘాను పటిష్టం చేయాలన్నారు. ఎన్నికల సంఘం జారీచేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం దాదాపు 33 ఎసెన్సియల్ శాఖలకు చెందిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. వీటిలో ముఖ్యంగా పోలీస్, విద్యుత్, రవాణా, పోస్టల్ తదితర శాఖలతో పాటు ఎన్నికల విధులకు (సంబందిత అథారిటీ లేఖతో) హాజరయ్యే మీడియా ప్రతినిధులకు, అనుమతించిన శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలగింపుకు సంబందించి పెండింగ్ లో ఉన్న ఫార్మ్-7 లను, ఫార్మ్-8 లను చట్టబద్ధమైన విదానంలో ఈ నెల 26 లోగా పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు. నూతన ఓటర్ల నమోదు విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, చివరి నిమిషంలో హడావుడిగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టవద్దన్నారు. క్రమపద్ధతిలో వ్యక్తిగతంగా ధాఖలు చేసిన ఫార్మ్-6 లను క్షుణ్ణంగా పరిశీలిం చిన తదుపరి మాత్రమే నూతన ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు. నివేదికల విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని సూ చించారు. ఈ కార్యక్రమంలో కౌసర్ భానో, చంద్రమోహన్, ఆర్వోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకట రమణ, ప్రత్యూష, ఎస్.ఎస్.ఏ. పివో డా.ప్రభాకర్ రెడ్డి, డీఐవో విజయ్ కుమార్, హెచ్.సెక్షన్ సూపరింటెండెంట్ ధనుం జయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రంగంలో ఆడపిల్ల ముందు ఉండాలి

## ఐసిడిఎస్ సూపర్వైజర్ రాసమ్మ



వల్లూరు మేజర్‌న్యూస్ : మగ పిల్లలతో సమానంగా ప్రతి రంగంలో ఆడపిల్లలు ముందుండాలని వల్లూరు మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ రాసమ్మ అన్నారు, జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ మరియు సాధికారత అధికారిని ఆదేశాల మేరకు వల్లూరు మండలం రెండవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రాసమ్మ మాట్లాడుతూ ఆడపిల్లలను అన్ని రంగాల్లో ముందు ఉంచాలని తెలిపారు, మగ పిల్లలతో సమానంగా అన్ని రంగాలలో ఆడపిల్లలను రాణించాలన్నారు, ఆడపిల్లలను గొప్ప స్థాయికి తీసుకెళ్లాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలను తెచ్చాయని తెలిపారు, బాలిక సాధికారత కోసమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలను ప్రవేశపెట్టిందన్నారు, ఆడపిల్ల ముందు ఉండాలంటే గొప్పగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు, సోషల్ వర్కర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కడప వై విజయ కుమారి పాల్గొని పిల్లల హక్కుల గురించి, 1098 కాల్ సెంటర్ గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సంక్షేమానికి తనవంతు సహకారం అందిస్తాం

## దేవత డిజిటల్స్ యజమాని సతీష్ వెల్లడి




మదనపల్లె, మేజర్‌న్యూస్: పాత్రికేయుల సంక్షేమానికి తనవంతు సహకారం అందిస్తానని మదనపల్లి పట్టణంలోని దేవత డిజిటల్స్ యజమాని సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లి ప్రెస్‌క్లబ్ నందు అధ్యక్షుడు రమేష్ కుమార్, కోశాధికారి కిరణ్ కుమార్, పాత్రికేయుల సమక్షంలో 43 ఇంచుల ఎల్ఈడీ టీవీని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా దేవత సతీష్ మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందన్నారు. ప్రజా సమస్యలను కలం ద్వారా అధికారులకు,ప్రభుత్వానికి తెలియజేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో పాత్రికేయుల శ్రేయస్సుకు తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రెస్‌క్లబ్‌కు ఎల్ఈడీ టీవీ వితరణ చేసిన దేవతా సతీష్‌కు పాత్రికేయులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో టిడిపి అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులు



చిన్నమండెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేవుడి పల్లె గ్రామపంచాయతీలో శుక్రవారం టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారంలో టిడిపి అభ్యర్థికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఇటు ఎమ్మెల్యే అటు ఎంపీ లకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. దేవగుడిపల్లి గ్రామంలో కొండమూల దేవగుడిపల్లి బాబూజీ నగర్ కాలనీ కురవపల్లి జిల్లా వానపల్లి తదితర గ్రామాల్లో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు నిచ్చల్ నాగిరెడ్డి కుమార్తె నాగవైష్ణవి ప్రచారం నిర్వహించారు. వీరి వెంట మండలంలోని తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు దేవుడుపల్లి గ్రామపంచాయతీ గ్రామస్తులు పాల్గొని మహిళలు ఘనంగా స్వాగతం పలికారు.

# తెలుగుదేశం జనసేన - బిజెపి ఇన్‌చార్జిల ఆత్మీయ కలయిక



మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు నియోజకవర్గంలో తెలుగు దేశం జనసేన బిజెపి ఇంచార్జిల ఆత్మీయ కలయిక మైదుకూరులోని భారతీయ జనతా పార్టీ బిజెపి కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. పొత్తులో మైదుకూరులో టిడిపి విజయం సాధిస్తుందని తెలియజేశారు. ఈ ఆత్మీయ కలయికలో టిడిపి అసెంబ్లీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ జనసేన ఇన్చార్జి పందిటి మల్హోత్రా భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ మాచనూరి సుబ్బరాయుడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి పెద్ద సంఖ్యలో ఉన్న కార్యకర్తల నడుమ ఎన్నికల ప్రచారం మొదలు పెట్టాడు. ప్రొద్దుటూరు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో మొదట పూజలు నిర్వహించి అనంతరం టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలతో కలిసి మెయిన్ బజార్లో ఎన్నికల ప్రచారం చేశారు. రాబోవు ఎన్ని కల్లో ప్రొద్దుటూరు ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించి రాష్ట్రంలో చంద్రబాబును మరొకసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అభ్యర్థించారు.

సూర్య
www.SURYAA.com
గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను
కడప జిల్లా - కడప, కోటిరెడ్డి సర్కిల్, కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, చాపాడు, బి.మఠం, మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు టౌన్, పులివెందుల, సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె.
అన్నమయ్య జిల్లా - తంబళ్ళపల్లి - పిటిఎం,
సంప్రదించాల్సిన నెంబర్లు : 9177345622, 8897594213, 9491490468

## ఏఐఎస్‌యు జిల్లా అధ్యక్షుడిగా జగదీష్



మైదుకూరు, మేజర్‌న్యూస్ : ఆల్ ఇండియా స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా నాగిపోగు జగదీష్ ను మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొడవటిగంటి నాగరాజ్ సురాష్ట్ర అధ్యక్షుడు అర్దేసి నిరంజన్, ప్రకటించడం జరిగింది. జిల్లాలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, విద్యారంగంలో వచ్చే సమస్యల పైన పోరాటం చేస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. తొందర్లో జిల్లా మరియు మండల కమిటీలను నూతనంగా ఏర్పాటు చేసి విద్యార్థి ఉద్యమం లో రాజీ లేని పోరాటాల నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## లింగనిర్ధారణ చట్టరీత్యా నేరం



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : లింగనిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సీడీపీఓ రాజేశ్వరి అన్నారు. శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంను జమ్మలమడుగు మరియు గూడెం చెరువు సెక్టార్ పరిధిలోని అంగన్వాడి వర్కర్స్ కి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ బాలలకు సంబంధించిన చట్టాల పైన ప్రతి అంగన్వాడి కార్యకర్త అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆడపిల్లలను గౌరవించాలని, ఆడపిల్లల జననాలను ప్రోత్సహించాలన్నారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించటం నేరమని వీటిని ప్రోత్సహించిన, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నా చేసిన వారు శిక్షార్హులు అవుతారని తెలియజేశారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ మహేష్ పిల్లలు మరియు మహిళల రక్షణ కోసం ఉన్నటువంటి హెల్ప్ లైన్ నెంబర్స్ పై అవగాహన కల్పించడంతోపాటు గ్రామస్థాయిలో ఉన్న అడల్ట్ పిల్లల డేటాను ప్రతి అంగన్వాడి సెంటర్లో కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ సునీత, గౌసియా, బిపిసి రమేష్ మరియు అంగన్వాడి వర్కర్స్ పాల్గొనడం జరిగింది.

## వైకాపా నాయకులు తెదేపాలో చేరిక



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండలం ఆంజనేయ కొట్టాలు గ్రామ పంచాయతీ ఆంజనేయ కొట్టాలు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు ఆవుల పాపయ్య, రవికుమార్, చిన్న పుల్లయ్య, హుస్సేన్ పీరా, ఆవుల గుర్రప్ప, గణేష్, ఇరగం రెడ్డి నాగిరెడ్డి, నాగరాజు, ఈశ్వరయ్య, ఓవయ్య, గంగరాజు, వెంకటేశ్వర రెడ్డి, బండి మహేశ్వర్ రెడ్డి, మరియు వారి అనుచరులు శుక్రవారం సాయంత్రం మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నన్ను నమ్మి నా పిలుపుతో తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి న్యాయం చేస్తారని అందరూ కలిసి నా గెలుపుకు సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, నంద్యాల సుబ్బయ్య, నంద్యాల రవి, వెంకటేశ్వర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, కృష్ణ యాదవ్, పాపిరెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12వ సంస్మరణ సభ



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ స్థానిక కొర్రపాడు రోడ్డులో శుక్రవారం కేసీ పుల్లయ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వ్యవస్థాపకులు కే. కృష్ణవేణినమ్మ, కే. అనిల్ కుమార్, కే. సుశీల్ కుమార్, పి. వాసుదేవరావుల ఆధ్వర్యంలో కీర్తి శేషులు కేసి పుల్లయ్య ద్వాదశ వర్ధంతి సంస్మరణ సభ, అలాగే కేసి పుల్లయ్య స్మారక జాతీయ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అండ్ డైరెక్టర్ జనరల్, నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా, మినిస్ట్రీ ఆఫ్ జెల్ శక్తి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అశోక్ కుమార్, సీనియర్ పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ సంతోష్ కుమార్ క్రాలేటి, సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ బి చంద్రశేఖర్, వైస్ ఛాన్సలర్ రుషి హుద్ యూనివర్సిటీ శోబిత్ మాధుర్, తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ టీ మారుతీ ప్రసాద్ పాల్గొనగా, తెలంగాణ రాష్ట్రం నుండి కళా రత్న అవార్డుకు పద్మశ్రీ వేలు ఆనందాచారి, ఉత్తరాకాండ్ రాష్ట్రం నుండి హరితరత్న అవార్డుకు పద్మశ్రీ బసంతి దేవి, రాజస్థాన్ రాష్ట్రం నుండి సేభారత్న అవార్డుకు డాక్టర్ కృతి భర్తీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి విద్యారత్న అవార్డుకు డాక్టర్ సెట్టెం ఆంజనేయులు కేసి పుల్లయ్య స్మారక జాతీయ పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రాయలసీమ రత్నగా పేరు పొందిన కీర్తిశేషులు కేసి పుల్లయ్య సంస్మరనార్థం ప్రతి సంవత్సరం పేద విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనాలతో పాటు వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి కళా రత్న, సేవా రత్న, విద్యారత్న, హరితరత్న పురస్కారాలు అందించటం పరిపాటిగా మారిందని, అందుకు ఫౌండేషన్ వ్యవస్థాపకులను అలాగే కేసి పుల్లయ్య కుటుంబ సభ్యులను కృతజ్ఞతలు తెలుపుతూ అభినందిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, ఫౌండేషన్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు పొందు తున్న విద్యార్థులు, పలువురు సామాజిక సేవ తత్పరులు, కేసి పుల్లయ్య అభి మానులు, కుటుంబ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## గంగమ్మకు ఘనంగా పూజలు



సుండుపల్లి మేజర్‌న్యూస్: మండల కేంద్రానికి సమీపంలోని బండ కాడ ఈడిగ పల్లి వద్ద వెలసి ఉన్న గంగమ్మ ఆలయంలో తిరుణాల ఉత్సవాల్లో భాగంగా సాంప్రదాయబద్ధంగా అమ్మవారికి శుక్రవారం ఘనంగా పూజలు అభిషేకములు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఆలయం వద్ద భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## కౌన్సిలర్ చింపిరి అనిల్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: స్థానిక శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం. రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి సతీమణి రాచమల్లు రమాదేవి కి ఘన స్వాగతం పలికిన కౌన్సిలర్ చింపిరి అనిల్ కుమార్ , వైయస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు. అపూర్వ ఆదరణ చూపించిన 39 వ వార్డు ప్రజలు. ప్రతి గడపలో అందిన జగనన్న సంక్షేమ పథకాలు. 39వ వార్డులో రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మరొకమారు తనను ఎమ్మెల్యేగా ,ఎంపీగా అవినాష్ రెడ్డికి, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అవకాశం కల్పించాలని ,మంచి చేసి ఉంటేనే ఆదరించాలని ఆయన వార్డు లోని, ప్రతి గడపకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.

## ఏపీ వాల్మీకి సంఘం తంబళ్లపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా నరసింహులు

### వాల్మీకి సంఘం ఏపీ అధ్యక్షులు పులిశ్రీనివాసులు వెల్లడి



మదనపల్లె, మేజర్‌న్యూస్: వాల్మీకుల ద్రోహి కాంగ్రెస్, బిజెపి, తెలుగు దేశం, వైసిపి పార్టీలకు బుద్ధి చెప్పడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలలో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నామని వాల్మీకి సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు ప్రకటించారు. శుక్రవారం తంబళ్ల పల్లి నియోజకవర్గం,అంగళ్లు మల్లయ్య కొండ నందు వాల్మీకుల సమావేశం నిర్వహించి తంబళ్లపల్లి వాల్మీకి ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏకగ్రీవంగా నక్కలవారికోట నాగతాతగారి నరసింహులును ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని 8 జిల్లాలలో వాల్మీకులకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్రంలోని ఆరు కోట్ల ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో రాష్ట్రమంతా వాల్మీకి ఇండిపెండెంట్ అభ్యర్థులను నిలబెట్టి వాల్మీకుల సమస్యలను ప్రజాక్షేత్రంలో ఉంచాలని నిర్ణయించామన్నారు. వాల్మీకుల ఎస్టి హెూదాతో పాటు రాజ్యాంగ రక్షణ,హిందూ ధర్మ పరిరక్షణ, శ్రీరామ రాజ్యస్థాపన కోసం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ లందరూ నిలబెట్టిన వాల్మీకి ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సరీ మేష శ్రీనివాస్, మురన్నగారి వెంకటరమణ,కొండయ్య గారి చంద్రశేఖర్,ఎలగలపల్లి చెవిటి నరసింహులు,చెవిటి వెంకటరమణ,రాధాకృష్ణ,గందోడి వేమన్న, గం దోడి చిన్నవేమన్న, కే.సుధాకర్,సుంకరపల్లి మనోహర్,నారాయణ సార్,కోనే వెంకటరమణ, వలసల శ్రీరాములు,ఆటో నరసింహులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు సద్దల జయసింహ, వలసల మంజునాథ్, అరవ నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యం

### మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ఎస్.రెడ్డి సాహెబ్ వెల్లడి



మదనపల్లె, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారుశుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పార్టీలోకి పలువురు స్వచ్ఛందంగా చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు, ద్వారకనాథ్ రెడ్డి,షాజహాన్,మహమ్మద్ పీర్,మస్తాన్,మహబూబ్ బాషాలను కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలపై హర్షం వ్యక్తం చేస్తు పార్టీ అభివృద్ధికి సేవలు అందించాలని కోరారు. దేశంలో సామాజిక విలువలు కలిగిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తూ పనిచేస్తున్నామన్నారు. కేంద్రం మరియు రాష్ట్రంలో పాలన కుంటుబడి పదేళ్లు వెనకకి నెట్టబడిందన్నారు. రాహుల్ గాంధీ పంచ సూత్రాలు పేరుతో 25 పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా పార్టీలోని అన్ని విభాగాలను విజయం కోసం సమాయాత్తం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి మండల రూరల్ అధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి,రామసముద్రం మండల అధ్యక్షులు ఖాదర్ బాషా,రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ డా ఎస్.కె.బాషా,రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ మీనా కుమారి, ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రవీంద్ర, మదనపల్లి పట్టణ మహిళా ప్రెసిడెంట్ ఈశ్వరమ్మ, పట్టణ ఉపాధ్యక్షులు పాలేటి,నిమ్మనపల్లి బిసి సెల్ అధ్యక్షులు నాగరాజ, సీనియర్ నాయకులు గంగులప్ప,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి,సయ్యద్,పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్, అమీర్ జాన్, గుల్షన్, కొత్తపల్లి వెంకటరమణ,సోమశేఖర్ రెడ్డి,రాజశేఖర,అర్షద్‌లు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి 28వ బ్రహ్మోత్సవాలలో 2వ రోజు వేద పండితుల చేత హోమాలు..

వల్లూరు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మాచిరెడ్డి పల్లి గ్రామంలో ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి 28వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం ఉదయాన్నే మూలవిరాట్ శ్రీ లక్ష్మీనరసింహస్వామికి విశేషంగా పంచామృత అభిషేకం నిర్వహించారు, ఆలయ ధర్మకర్త పుత్తా నర సింహారెడ్డి, సతీమణి సరళమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను హోమాలు నిర్వ హించారు, ముఖ్యంగా లక్ష్మీ నరసింహ గాయత్రి హోమాన్ని ఉదయాన్నే వేద పండితులు నిర్వహించారు, అనంతరం ప్రధాన కలశ స్థాపన గావించి శ్రీ లక్ష్మి నరసింహ మూలమంత్ర గాయత్రి హోమం తో పాటు పంచసూక్త విధా నాలతో హోమాలను జపాలను నిర్వహించారు, ఉదయం 8 గంటల నుండి సామూహిక విష్ణు సహస్రనామ పారాయణము, చతుర స్థానార్చన, అష్టోత్తర శతవారపురుష సుక్త హోమము, శాత్తుమెరా నిర్వహించారు, సాయంత్రం వేళ విష్ణు సహస్రనామాన్ని పేద పండితుల నిర్వహించారు, చతురాష్ట పారాయణాన్ని నిర్వహించారు, అష్టోత్తర శతవార కలశాలతో అభిషేకాన్ని, శ్రీ సూక్తం నిర్వ హించారు. అనంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలను అంద జేశారు, అంత మునుపు లఘు పూర్ణాహుతిని వేదపట్టణఓ నిర్వహించారు, ఈ కార్య క్రమంలో పుత్త చైతన్య రెడ్డి, వారి సతీమణి, పుత్త సోదరుడు రామచంద్రారెడ్డి ధర్మపత్ని వెంకటసుబ్బమ్మ, గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు



భక్తులు తరలివచ్చి ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు, నేడు ఉదయాన్నే శనివారం వివిధ పూజలను హోమాలు నిర్వహిస్తామని సాయంత్రం వేళ లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చన ఉంటుం దన్నారు, అలాగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి 9 గంటలకు రంగస్థలం పద్యముల పోటీలు నిర్వహిస్తామని పాల్గొనే వారు ఉదయాన్నే దేవస్థానం వద్ద తమ పేరు నమోదు చేసుకోవాలని ఆలయ ధర్మకర్త పుత్తా నరసింహారెడ్డి తెలియజేశారు..

# టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి అధ్యక్షతన టిడిపి జనసేన బిజెపి నాయకుల ఆత్మీయ సమావేశం శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశం లో నాయకులు లు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో నేటిప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకుని విధంగా దిశా నిర్దేశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసులరెడ్డి, బీజేపీ అధ్యక్షుడు శశిభూషణరెడ్డి, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి వివేక్ బాబు మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి, జనసేన నాయకులు పత్తి శివకళ్యాణరెడ్డి జిలాని బాషా సంజీవ్ సుంకరమురళి శివకుమార్,బిజెపి నాయకులు గొర్రెశ్రీనివాసులు ఎల్లారెడ్డి కొవ్వూరు బాలచంద్రారెడ్డి జయలక్ష్మి భోగాశివకల్యాణి భాస్కర్ రెడ్డి నరేంద్ర రాఘవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా వస్తే ఆర్యవైశ్యులకు వర్తకులకు అండగా ఉంటాం

## -నామినేటెడ్ పదవులలో ఆర్యవైశ్య వర్తకులకు సముచిత స్థానం -మూడేళ్లుగా నష్టం వచ్చిన సమావేశం నిర్వహించని వైకాపా-ఎన్నికల నేపథ్యంలోనే ఆత్మీయ సమావేశం నిర్వహణ

పులివెందుల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఆర్య వైశ్యులకు వర్తకులకు స్వర్ణకారులకు అండగా ఉంటామని నామినేట్ పదవుల్లో కూడా సముచిత స్థానం కల్పిస్తామని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మధు సూదన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఆర్యవైశ్యులు వర్తకులు స్వర్ణకారులు వైయస్ కుటుం బానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న కూడా వైయస్ కుటుంబ సభ్యులు వర్తుకులకు ఏటువంటి ప్రయోజనాలు కల్పించ లేదన్నారు. మూడు సంవత్సరాలుగా బోలే వార్డు పనులతో వ్యాపారస్తులు వర్తకులు అందరూ తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొన్నారని వ్యాపారాలు జరగక తీవ్ర నష్టం కూడా వాటిలిందని కానీ అప్పుడు ఎప్పుడూ కూడా ఆర్యవైశ్యులకు ఒక సమావేశం కూడా నిర్వహించలేదని నష్ట నివారణకు చేయాల్సిన చర్యలు గురించి చర్చించిన దాఖలాలు లేవన్నారు. కానీ ఇప్పుడు ఎన్నికలు వస్తు న్నందున వారి మీద అభిమానం ఉన్నట్లుగా ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం ,వర్తు కుల ఆత్మీయ సమావేశం, స్వర్ణకారుల ఆత్మీయ సమావేశం అంటూ మరోసారి మభ్య పెట్టే ప్రయత్నాలు జరుగు తున్నాయన్నారు. ప్రస్తుత మున్సిపల్ పరి పాలన విభాగంలో గాని నామినేటెడ్ పదవుల్లో స్వర్ణకారులకు గాని వర్తకాలు చేసుకునే ఆర్యవైశ్యులు కానీ ప్రాతినిధ్యం కల్పించక పోవడం దారుణమైన విషయం అన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే వర్తకులుకు ఆర్యవైశ్యులకు అండగా ఉంటామన్నారు. అదే తెదేపా హయాంలో మార్కెట్ యార్డ్ లో వైస్ చైర్మన్ పదవి ,దేవస్థానం కమిటీలలో ఆర్యవైశ్యులకు , స్వర్ణకారులకు కమిటీలో సముచిత స్థానం కల్పించడం జరిగిందని కానీ వైకాపా వారు మాత్రం ఏనాడు కూడా సముచిత స్థానం కల్పించి న్యాయం చేయక పోవడం చూస్తే వారికి ఏ మేరకు అభి మానం వుందో అర్థం అవుతుంది అన్నారు. తెదేపా ప్రభుత్వంలో వెంకటేశ్వర స్వామి దేవ స్థానం వద్ద ఆర్యవైశ్యులు తమ సమ స్యను విన్నవించు కుంటే వెంటనే వారి సమస్యను పరిష్క రించి శులబా కాంప్లెక్స్ ను దేవస్థానం వెనక లేకుండా మార్చి కట్టిం చడం జరిగిందని మా పార్టీకి ఆర్య వైశ్యులు అండగా నిలవకపోయినా వారి సమస్య తెలిపిన వెంటనే చేసి పెట్టిన చిత్తశుద్ధి మా పార్టీ వారిదని కావున ఇప్పటికైనా ఆర్యవైశ్యులు, స్వర్ణకారులు, వర్తకులు వాస్తవాలు గ్రహించి వారికి ప్రయోజనం కల్పించే పార్టీ కే మద్దతు ఇవ్వాలి అన్నారు. ఎన్నికల కోసమే ఆత్మీయ సమావేశం నిర్వహించే మోసపూరిత ఆత్మీయ సమావేశాలకు లొంగకుండా తగిన బుద్ధి చెప్పాలని తెదేపా పార్టీకి మద్దతుగా నిలవాలని వారు కోరారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్యవైశ్యుల వర్తకులా స్వర్ణకారుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కావున తెదేపా పార్టీకి అందరూ మద్దతు తెలపాలని కోరారు.



# బాలమ్మ సత్రంలో అన్నదానం కార్యక్రమం...



కాశినాయన, మేజర్‌న్యూస్: కాశి నాయన మండలం అమగం పల్లె లో ఉన్న బాలమ్మ సత్రంలో శుక్రవారం కలసపాడు మండలం కి చెందిన పగిడి బలరామయ్య( లస్కర్) 13వ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి సుశీలమ్మ కుమారుడు పగిడి తమాస్ దంపతులు బాలమ్మ సత్రంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎవరూ లేని అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిస్టర్ తెరిసా పగిడి తామస్ దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# జీవనానికి ఆధారం జలం

## ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు

వేంపల్లె మేజర్‌న్యూస్:మానవ ప్రగతికి, జీవనానికి ఆధారం జలం అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు తెలిపారు. శుక్రవారం ఆ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమస్త జీవకోటి మనుగడకు జలం ఎంతో ప్రాముఖ్యమైందన్నారు. జల వనరులను సంరక్షించుకుంటూ భావితరాలకు మార్గదర్శకులు కావాలని కోరారు. అనంతరం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో జల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. నీటి వినియోగం, సంరక్షణ, అవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు షఫీవుద్దీన్, రాజారెడ్డి, పిడి తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఓటుతో ఈ అరాచక ప్రభుత్వాన్ని సాగనంపాలి

## ఆయన ముఖ్యమంత్రి అయితేనే మీ బిడ్డలకు భవిష్యత్తు

## వైసిపి పాలనలో గంజాయి కి అడ్డాగా ఏపీ

## రాజ్యమేలుతున్న ల్యాండ్ శాండు లిక్కర్ మాఫియా

## నిజం గెలవాలి కార్యక్రమంలో నారా భువనేశ్వరి

బి.కోడూరు మేజర్‌న్యూస్:చంద్రబాబు నాయుడుకు అండగా ఉండండి మేము మీకు అండగా ఉంటాము ఓటు అనే ఆయుధంతో ఈ అరాచక ప్రభుత్వాన్ని సాగనంపాలి ఆయన ముఖ్యమంత్రి అయితేనే మీ బిడ్డలకు భవిష్యత్తు. వైసీపీ పాలనలో గంజాయి కి అడ్డాగా ఏపీ. రాష్ట్రంలో రాజ్యమేలుతున్న ల్యాండ్ సాండూ లిక్కర్ మాఫియా వీటన్నింటినీ తరిమి కొట్టాలంటే రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సతీమణి నారా భువనేశ్వరి అన్నారు నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఆమె శుక్రవారం బద్వేలు నియోజకవర్గం లోని బి.కోడూరు కలసపాడు,కాశినాయన మండలాల్లో చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు గుండెపోటుతో చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించి వారిని ఓదార్చారు ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ఆమె ఆర్థిక సాయం అందించారు బద్వేలులో గురువారం రాత్రి బస చేసిన భువనేశ్వరుని శుక్రవారం ఉదయం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు కలిశారు వారితో కాసేపు భువనేశ్వరి మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం చనిపోయిన వారి కుటుంబాల వద్దకు వెళ్లారు ఆమె వెంట మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ జిల్లా తెలుగుదేశం నాయకుడు గోవర్ధన్ రెడ్డి బద్వేలు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బొజ్జ రోశన్న ఆయన సతీమణి అరుణమ్మ బద్వేలు నియోజవర్గానికి చెందిన ఎంతోమంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిశారు ఈ సందర్భంగా భువనేశ్వరి కాసేపు మాట్లాడారు రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా రాక్షస పాలన నడుస్తుందని ప్రజలు ఎంతో నమ్మకంతో ఓట్లు వేస్తే పాలకుడు అందరిని వేధింపులకు గురి చేస్తున్నానని చాలామందికి ప్రాణాలకు అసలు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు దేశానికి స్వాతంత్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల్లో జగన్ మోహన్ రెడ్డి లాంటి పాలకుడు ఏ రాష్ట్రంలో లేడని ఆమె దుయ్యబట్టారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే మీపిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు వారికి 20 లక్షలు ఉద్యోగాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు ఆయన ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధించడమే కాకుండా ప్రశాంతంగా ఉంటుందని ఆమె అన్నారు ఉమ్మడి రాష్ట్రం నుండి విభజిత రాష్ట్రం వరకు చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధిని ఆమె వివరించారు చంద్రబాబు హయాంలోనే రాష్ట్రం నెంబర్ వన్ గా ఉండేది అన్నారు అమరావతిని జగన్మోహన్ రెడ్డి నాశనం చేశాడని ఆరోపించారు మూడు రాజధానులు అంటూ ఉన్న రాజధానిని కూడా నాశనం చేసినట్లు ఆరోపించారు చివరికి అసెంబ్లీని కూడా తాకట్టు పెట్టి వందల కోట్ల రూపాయలు అప్పు తీసుకున్నాడని ఆరోపించారు గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా చేయలేదన్నారు ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు తరువాత వచ్చిన ముఖ్యమంత్రులు ఆయన విధానాలను కొనసాగించారని భువనేశ్వరి తెలిపారు గత ఐదు సంవత్సరాలు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగి ఉంటే రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా ఉండేది అన్నారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత చంద్రబాబు మీద రాష్ట్ర ప్రజల మీద కక్ష సాధింపు చర్యలు చేపట్టి రాష్ట్రాన్ని ఎంత నాశనం చేయాలో అంతా చేశాడని ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పగ్గాలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ భూముల కబ్జాలు వ్యవసాయ భూముల కబ్జాలు పెరిగిపోయినట్టు ఆరోపించారు ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి కడప అభ్యర్థి మాధవిరెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,యువ నాయకుడు రితీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు అలాగే జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి పాల్గొన్నారు

